• ఈ వారం విద్యలో..

| ఆదివారం | సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం |
|---|---|---|---|---|---|---|
| ఇంగ్లిష్/ English Language | జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ | జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ | జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ | జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ | జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ | జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ |
| General Studies- Current Affairs | IBPS POs Mains | IBPS Clerks Prelims | Tenth Class Special | Tenth Class Special | Inter/EAMCET/JEE/NEET | Inter/EAMCET/JEE/NEET |

# ‘ప్రిన్స్ ఆఫ్ పెయింటర్స్’ అని ఎవరిని అంటారు?



మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

## భారతదేశ చరిత్ర సంస్కృతి

1. విజయనగర రాజుల కాలంలో అత్యంత జనాదరణ పొందిన సంగీత పరికరం?
1) మృదంగం 2) వీణ
3) నాదస్వరం 4) వేణువు

జ: 2
వివరణ: ప్రాచీనకాలం నుంచి అత్యంత ప్రజాదరణ పొందిన సంగీత పరికరం వీణ. పిఠాపురం, జగ్గయ్యపేట, బొబ్బిలి ప్రాంతాల్లో నాణ్యమైన వీణలు తయారు చేస్తారు.

2. ‘భగవద్గీత’ను మరాఠీ భాషలోకి అనువదించిందెవరు?
1) ఏక్‌నాథ్ 2) నామ్‌దేవ్
3) చండీదాస్ 4) జ్ఞానదేవుడు

జ: 1
వివరణ: హిందువుల పవిత్ర మతగ్రంథం భగవద్గీత. ఈగ్రంథాన్ని మొదట సంస్కృతంలో లిఖించారు. సర్.విల్కిన్స్ దీన్ని ఆంగ్లంలోకి అనువదించారు.

3. కాకతీయుల కాలంలో కూనవరం దేనికి ప్రసిద్ధిగాంచింది?
1) కలంకారీ పరిశ్రమ
2) బొమ్మల తయారీ
3) గాజుల తయారీ పరిశ్రమ
4) కత్తుల పరిశ్రమ

జ: 4
వివరణ: కాకతీయుల కాలంలో వరంగల్ తివాచీల తయారీకి, నిర్మల్ బొమ్మల తయారీకి, చండూరు కంచు గంటల తయారీకి ప్రసిద్ధి. అలాగే కూనవరం కత్తుల పరిశ్రమకు ప్రసిద్ధి.

4. ‘ప్రచ్ఛన్నబుద్ధుడు’ అని ఎవరిని అంటారు?
1) మధ్వాచార్యులు
2) రామానుజాచార్యులు
3) వల్లభా చార్యులు
4) ఆదిశంకరా చార్యులు

జ: 4
వివరణ: ఆదిశంకరా చార్యులు మాయావాద సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టాడు. ఇది ఆచార్యా నాగార్జునుని శూన్య వాద సిద్ధాంతాన్ని పోలి ఉంది. కాబట్టి ఆది శంకరుని అలా పిలుస్తారు.

5. ‘క్వీన్ ఆఫ్ మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్’ అని ఏ సంగీత పరికరాన్ని అంటారు?
1) వేణువు (ఫ్లూట్) 2) వయోలిన్(ఫిడేల్)
3) నగారా(ఢంకా) 4) ఏదీకాదు

జ: 2
వివరణ: పాశ్చాత్య సంగీత వాయిద్యాలలో వయోలిన్ ‘క్వీన్ ఆఫ్ మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్’ . వీణ అతి ప్రాచీన తంత్రీ వాయిద్యం. పియానోను ‘కింగ్ ఆఫ్ మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్ అంటారు.

6. భారతదేశంలో నిర్మించిన తొలి పాలరాతి సమాధి ఏది?
1) ఆటల మసీదు 2) హిందోలామహల్
3) హోషంగా సమాధి
4) తాజ్‌మహల్

జ: 3
వివరణ: హోషంగా సమాధి ఎంతో అందమైన, భారత్‌లో నిర్మించిన తొలి పాలరాతి సమాధి. ఢిల్లీ సుల్తానుల కాలంలో నిర్మించారు. హుమాయూన్ సమాధి ఢిల్లీలో ఉంది. ఇది తాజ్ మహల్ నిర్మాణానికి ప్రేరణ. ఇది మొగలులు నిర్మించిన తొలి పాలరాతి నిర్మాణం.

7. దశవతార గుహను రాష్ట్ర కూటుల కాలంలో ఎక్కడ శిల్పీకరించారు?
1) మహాబలిపురం 2) ఉజ్జయిని
3) బేలూరు 4) ఎల్లోరా

జ: 4
వివరణ: ఎల్లోరాలో రాష్ట్రకూటులు నిర్మించిన దశవతార గుహ కలదు. దశావతార దేవాలయాన్ని గుప్తులు దేవ్‌ఘడ్‌లో నిర్మించారు. శ్రీ మహావిష్ణువు 10 అవతారాలు ఇలా శిల్పీకరించారు.

8. ఎన్ని సంవత్సరాలు పూర్తయిన కట్టడాలకు ప్రాచీన కట్టడ హోదాను భారత ప్రభుత్వం ప్రకటిస్తుంది?
1) 100 సంవత్సరాలు
2) 200 సంవత్సరాలు
3) 300 సంవత్సరాలు
4) 400 సంవత్సరాలు

జ: 1
వివరణ: ప్రాచీన భవనాలను పరిరక్షించే క్రమంలో భాగంగా 100 సంవత్సరాలు నిండిన నిర్మాణాలను భారత ప్రభుత్వం తన పరిరక్షణలోకి తీసుకుని, అభివృద్ధి చేసి పర్యాటక రంగాన్ని కూడా అభివృద్ధి చేస్తుంది.

9. కద్రి గోపాల్‌నాథ్ అయ్యర్ ఏ సంగీత పరికరం వాయించుటలో దిట్ట?
1) మృదంగం 2) శాక్సాఫోన్
3) సితార్ 4) గిటార్

జ: 2
వివరణ: శాక్సాఫోన్ వాయిద్యంలో గోపాల్ నాథ్ ధిట్ట. విశ్వమోహన్ భట్ గిటార్. పండిట రవిశంకర్ సితార్, యల్లా వెంకటేశ్వరరావు మృదంగం వాయించడంలో కీర్తిగాంచారు.

10. తీరదేవాలయాలు ఏ దేవునికి అంకితం?
1) శివుడు 2) విష్ణువు
3) బ్రహ్మ 4) కుమారస్వామి

జ: 1
వివరణ: పల్లవుల కాలంలో నిర్మితమైన తీర దేవాలయాలు ( Shore temples) శివునికి అంకితం. ఈ రాజుల రాజ లాంఛనం నంది. తమిళనాడులో శైవ మతస్తులను నాయనారులు అంటారు.

11. గంగానది ప్రక్షాళనకు నిరాహార దీక్ష చేసి ఆ సందర్భంలోనే మరణించిన వారు ఎవరు?
1) డి.ఎస్.హుడా 2) చండీ ప్రసాద్ భట్
3) విజయ్ గోఖలే 4) జి.డి. అగర్వాల్

జ: 4
వివరణ: కాలుష్యంతో ప్రవహిస్తున్న గంగా నది ప్రక్షాళన కోసం 2018 జూన్‌లో నిరాహార దీక్ష చేస్తూ మరణించారు. ‘స్వామి జ్ఞాన స్వరూప్ సనంద్’ అని కూడా ఈయనను పిలుస్తారు.

12. శ్రీకృష్ణ దేవరాయలు ఏ సంవత్సరంలో రాజ్యపాలనా బాధ్యతలు చేపట్టాడు?
1) 1509 2) 1512
3) 1518 4) 1519

జ: 1
వివరణ: తుళువ వంశానికి చెందిన శ్రీకృష్ణ దేవరాయలు 1509లో పట్టాభిషిక్తుడయ్యాడు. సాహిత్యాన్ని పోషించిన ఈయన ‘భువనవిజయం’ అనే కవుల సమావేశ మందిరాన్ని నిర్మించాడు. ఆంధ్రభోజుడుగా కీర్తిగడించాడు. 1529లో స్వర్గస్తుడయ్యాడు.

13. కొండలను తొలిచి గుహలను నిర్మించిన తొలి పల్లవ రాజు ఎవరు?
1) సింహ విష్ణువు 2) మహేంద్ర వర్మ-1
3) నరసింహ వర్మ-1 4) నందివర్మ

జ: 2
వివరణ: దక్షిణ భారతదేశంలో గుహాలయాలను నిర్మించిన తొలి పల్లవరాజు మొదటి మహేంద్ర వర్మ. ఆ తదుపరి ఆయన వారసులు కూడా గుహాలయాలు నిర్మించారు. విష్ణుకుండినులు, రాష్ట్రకూట రాజులు ఈ పద్ధతిని విస్తృత పరిచారు.

14. వేలువన విహారమును బౌద్ధ సంఘానికి దానం చేసింది ఎవరు?
1) బింబిసారుడు 2) అజాత శత్రువు
3) ప్రసేనజిత్తు 4) ఉదయనుడు

జ: 1
వివరణ: బింబిసారుడిని బౌద్ధమత గ్రంథాలు బౌద్ధుడని రాసాయి. ఈయన వేలువన విహారాన్ని బౌద్ధులకు దానం చేశారు. ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారు.

15. ‘త్రిసముద్రాధిపతి’ బిరుదాంకితుడెవరు?
1) గౌతమీపుత్ర శాతకర్ణి
2) శివ శ్రీ శాతకర్ణి 3) యజ్ఞశ్రీ శాతకర్ణి
4) 3వ పులోమావి

జ: 3
వివరణ: మహారాష్ట్ర, అపరాంత(గోవా), మధ్య భారత్‌లను జయించాడు కాబట్టి హర్షుని ఆస్థానకవి బాణుడు ఇతనికి త్రిసముద్రాధిపతి(బంగాళాఖాతం, హిందూ మహాసముద్రం, అరేబియా సముద్రం) అనే బిరుదు ఉంది.

16. ‘అష్టాంగ సంగ్రహం’ ఏ అంశాలకు సంబంధించినది?
1) ఖగోళ అంశాలు
2) వైద్య సంబంధ అంశాలు
3) గణిత శాస్త్ర అంశాలు
4) సంస్కృత వ్యాకరణ అంశాలు

జ: 2
వివరణ: వాగ్భటుడు రాసిన అష్టాంగ సంగ్రహం అనే గ్రంథం సంస్కృత భాషలో గల వైద్య శాస్త్ర అంశాలు వివరించే గ్రంథం. భారతీయ వైద్యశాస్త్ర చరిత్రను ఈ గ్రంథం విస్తృత పరిచాడు.

17. ‘బార్డోలీ వీరుడు’ అని ఎవరిని అంటారు?
1) సర్దార్ అజిత్ సింగ్
2) సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్
3) మంగళ్ పాండే 4) కన్వార్ జి మెహతా

జ: 2
వివరణ: బార్డోలీ సత్యాగ్రహం గుజరాత్ రాష్ట్రంలో 1928లో జరిగింది. ఈ ఉద్యమం ఫలితంగా ప్రభుత్వం 5.7 శాతం పన్నును మాత్రమే పెంచాలని సూచించింది. ఈ ఉద్యమం సందర్భంగా ‘సర్దార్’ అనే బిరుదును గాంధీజీ పటేల్‌కు ఇచ్చారు.

18. ‘జల్, జంగిల్, జమీన్’ నినాద కర్త ఎవరు?
1) రాంజీ గోండ్
2) కొమురం భీం 3) గాం మల్లుదొర



4) అంబుల్ రెడ్డి

జ: 2
వివరణ: నీరు, అడవి, భూమి ప్రకృతి సిద్ధమైనవని, అవి సహజ సిద్ధంగా గోండ్ జాతికి చెందుతాయని ఈ నినాదం ఇచ్చారు. స్వతంత్ర అధికారం కోసం, జాతి విముక్తి కోసం కొమురం భీం పోరాడి, వీరమరణం పొందాడు.

19. ‘ప్రిన్స్ ఆఫ్ పెయింటర్స్’ అని ఎవరిని అంటారు?
1) బాబర్ 2) జహంగీర్
3) షాజహాన్ 4) అక్బర్

జ: 2
వివరణ: జహంగీర్ చిత్రకారుడైన మొగల్ పాలకుడు. చిత్రలేఖనాన్ని చూసి ఎవరు ఆ చిత్రాన్ని గీశారో చెప్పడంలో దిట్ట. బాబర్ ఉద్యాన వనాల నిర్మాణాల్లో, షాజహాన్ పాలరాతి నిర్మాణాల్లో, అక్బర్ ‘నగారా’ మోగించడంలో దిట్టలు.

20. థామస్ మన్రో ఎక్కడ మరణించారు?
1) ఆదోని 2) ధర్మవరం
3) పత్తికొండ 4) రాప్తాడు

జ: 3
వివరణ: రాయలసీమ ప్రధాన కలెక్టర్ అయిన తర్వాత రైత్వారీ పద్ధతిని ప్రవేశపెట్టాడు. వివిధ హైందవ దేవాలయాలకు నిధులు మంజూరు చేసాడు. కలరా వ్యాధితో కర్నూలు జిల్లా పత్తికొండలో మరణించాడు.

21. చంద్రకాంత్ సోంపుర ఏ రంగంలో దిట్ట?
1) శిల్ప కళారంగం 2) వైద్యరంగం
3) వైమానిక రంగం 4) విద్యుత్ రంగం

జ: 1
వివరణ: చంద్రకాంత్ సోంపుర ప్రముఖ శిల్పి. అనేక దేవాలయాలను రూపొందించి హైందవ సంస్కృతి పరిరక్షణలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈయన స్వరాష్ట్రం గుజరాత్.

22. అర్జునుని తపస్సు శిల్పం ఎక్కడ శిల్పీకరించారు?
1) మధురై 2) కాంచీపురం
3) శ్రావణ బెళగొళ 4) మహాబలిపురం

జ: 4
వివరణ: పల్లవుల పాలనా కాలంలో నిర్మించిన అనేక గుహాలయాలు, శిల్పాలు ప్రపంచ ఖ్యాతినార్జించాయి. అటువంటి వాటిలో మహాబలిపురంలోని అర్జునుని తపస్సు శిల్పం ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. ఈ శిల్పాన్నే గంగావతరణ శిల్పం అని కూడా అంటారు.

23. భగవద్గీత మహాభారతంలో ఏ పర్వంలో ఉంది?
1) ఆదిపర్వం 2) భీష్మ పర్వం
3) సభాపర్వం 4) అరణ్య పర్వం

జ: 2
వివరణ: మహాభారతంలోని మొత్తం 18 పర్వాలలో భీష్మ పర్వం విశిష్టమైంది. ఇందులో శ్రీకృష్ణ పరమాత్మ అర్జునునికి ఉపదేశించిన వివిధ ధృక్కోణాల మేలు కలయిక భగవద్గీత. దీన్ని ఆంగ్లేయుడు సర్ విల్కిన్స్ ఆంగ్లీకరించాడు. ఇది హిందువుల పవిత్ర మత గ్రంథం. అందరూ చదవవలసిన దార్శనిక గ్రంథం.

24. కాంగ్రా తేనీరు ఏ రాష్ట్రంలో తయారు చేస్తారు?
1) హిమాచల్‌ప్రదేశ్ 2) అరుణాచల్ ప్రదేశ్
3) సిక్కిం 4) తమిళనాడు

జ: 1
వివరణ: కాంగ్రా తేనీరు హిమాచల్ ప్రదేశ్‌లో తయారు చేస్తారు. 1848 నుంచి తేయాకు పెంచుతూ అభివృద్ధి చేశారు. ఈ తేయాకు విశిష్ట సువాసన కలిగి ఉంటుంది. ఔషధ గుణాలు కూడా ఇందులో కలవు.

25. డోనా గంగూలీ ఏ నాట్య ప్రక్రియలో కీర్తిగాంచారు?
1) కథక్ 2) మోహినీ అట్టం
3) ఒడిస్సీ 4) మణిపురి

జ: 3
వివరణ: శాస్త్రీయ నాట్యమైన ఒడిస్సీ నాట్యంలో డోనా గంగూలీ ఆరితేరారు. ఈమె అనేక నాట్య ప్రదర్శనలిచ్చారు. విదేశీయులు కూడా ఈమె నాట్యానికి మంత్ర ముగ్ధులయ్యారు. ఈమె ప్రముఖ క్రికెటర్ సౌరవ్ గంగూలీ అర్ధాంగి.

AP & TS 10th Class - EM & TM
సాక్షి
SAKSHI EDUCATION

• Study Material
• Model papers
• Previous Papers
Visit: www.sakshieducation.com